# స్నేహం మరియు శక్తి యొక్క సమానత......18-1-88

**నష్టోమోహ కర్మాతీతభవ అనే పాఠాన్ని చదివించే వరదాత బాప్‌దాదా తన స్నేహి పిల్లలకు క్రొత్తదేమీ కాదు (నతింగ్ న్యూ) అనే స్మృతితో సమర్థంగా అయ్యే ప్రేరణ ఇస్తూ చెప్పారు :-**

ఈరోజు స్మృతిస్వరూపంగా తయారుచేసే సమర్ధ బాబా నలువైపుల ఉన్న స్మృతిస్వరూప సమర్ధ పిల్లలను చూస్తున్నారు. ఈరోజు బాప్‌దాదా యొక్క స్నేహంలో లీనం అయిపోవటంతో పాటు వెనువెంట స్నేహము మరియు సమర్ధత రెండింటి సమాన స్థితిని అనుభవం చేసుకునే రోజు. స్మృతిదినోత్సవం అంటే స్నేహము మరియు సమర్ధత రెండింటి సమానత యొక్క వరదాన దినోత్సవం. ఎందుకంటే ఏ తండ్రి యొక్క స్మృతిలో, స్నేహంలో లీనమౌతున్నారో ఆ బ్రహ్మాబాబా స్నేహం మరియు శక్తి యొక్క సమానతకు శ్రేష్ఠ గుర్తు. ఇప్పుడిప్పుడే అతి స్నేహి మరియు ఇప్పుడిప్పుడే అతి శక్తిశాలిగా ఉండేవారు. స్నేహం ద్వారా ప్రతి బిడ్డను సదా శక్తిశాలిగా తయారుచేసారు. కేవలం స్నేహం ద్వారా తన వైపు ఆకర్షితం చేసుకోలేదు కానీ స్నేహం ద్వారా శక్తిసేనగా తయారుచేసి విశ్వం ముందు సేవార్ధం నిమిత్తం చేసారు. సదా 'స్నేహిభవ' తో పాటు ' నష్టోమోహ కర్మాతీతభవ ' అనే పాఠాన్ని చదివించారు. అంతిమం వరకు పిల్లలకు సదా అతీతం మరియు ప్రియం అనే వరదానాన్ని నయనాల యొక్క దృష్టి ద్వారా ఇచ్చారు.

ఈరోజు నలువైపుల ఉన్న పిల్లలు రకరకాల స్వరూపాలతో, రకరకాల సంబంధాలతో, స్నేహం ద్వారా మరియు బాబా సమానంగా అయ్యే స్థితి యొక్క అనుభూతితో కలయిక జరుపుకుంటూ బాప్‌దాదా యొక్క వతనానికి వచ్చారు. కొంతమంది బుద్ధి ద్వారా వచ్చారు, మరికొంతమంది దివ్యదృష్టి ద్వారా వచ్చారు. బాప్‌దాదా పిల్లలందరి యొక్క స్నేహం మరియు సమానస్థితి యొక్క ప్రియస్మృతులను హృదయపూర్వకంగా స్వీకరించారు మరియు వాటికి జవాబుగా పిల్లలందరికి ' బాప్‌దాదా సమాన భవ' అనే వరదానం ఇచ్చారు మరియు ఇస్తున్నారు. పిల్లలకు బ్రహ్మాబాబాపై చాలా స్నేహం ఉంది అని బాప్‌దాదాకి తెలుసు,. సాకారంలో పాలన పొందినా లేక అవ్యక్తరూపంలో పాలన పొందినా కానీ మహా తల్లి అయిన కారణంగా తల్లితో పిల్లలకు స్వతహాగానే ప్రేమ ఉంటుంది. అందువలన బ్రహ్మా తల్లిని చాలా జ్ఞాపకం చేస్తున్నారు అని బాబాకి తెలుసు, కానీ స్నేహం యొక్క ప్రత్యక్షస్వరూపం - సమానంగా అవ్వటం. పిల్లల మనస్సులో ఎంతెంత మనస్ఫూర్వకమైన సత్యమైన ప్రేమ ఉందో అంతగానే తండ్రిని అనుసరించాలి అనే ఉత్సాహ, ఉల్లాసాలు కనిపిస్తున్నాయి. ఈ అలౌకిక తల్లి యొక్క అలౌకిక ప్రేమ వియోగిగా చేసేది కాదు. సహజయోగిగా, రాజయోగిగా అంటే రాజుగా తయారుచేసేది. నా యొక్క ప్రతి బిడ్డ రాజుగా అవ్వాలి అని అలౌకిక తల్లికి తన పిల్లలపై అలౌకిక మమకారం ఉంది. అందరూ రాజా పిల్లలుగా అవ్వాలి కానీ ప్రజలుగా కాదు అని అనుకుంటారు. ప్రజలను తయారుచేసుకునేవారు కానీ ప్రజలుగా అయ్యేవారు కాదు.

ఈరోజు వతనంలో తల్లి తండ్రి మధ్య ఆత్మికసంభాషణ జరుగుతుంది. శివబాబా; బ్రహ్మా తల్లిని అడిగారు - పిల్లల యొక్క విశేష స్నేహం యొక్క రోజున ఏమి స్మృతి వస్తుంది? మీకు కూడా విశేషంగా స్మృతి వస్తుంది కదా! ప్రతి ఒక్కరికి తమ తమ స్మృతులు వస్తున్నాయి మరియు ఆ స్మృతులలో లీనమైపోతున్నారు. ఈరోజు విశేషంగా అలౌకిక స్మృతులే ప్రపంచంగా అనిపిస్తుంది.

Created by Universal Document Converter

ప్రతి అడుగులో విశేషంగా సాకార స్వరూపం యొక్క చరిత్రలు స్వతహాగానే స్మృతి వస్తాయి. పాలన యొక్క స్మృతి, ప్రాప్తుల యొక్క స్మృతి, వరదానాల యొక్క స్మృతి స్వతహాగానే వస్తాయి. బాబా కూడా బ్రహ్మాబాబాను ఇదే అడిగారు అప్పుడు బ్రహ్మాబాబా ఏమి చెప్పారో తెలుసా? పిల్లలే ప్రపంచం అని. బ్రహ్మాబాబా అన్నారు – అమృతవేళ మొదట ' సమాన పిల్లలు ' స్మృతి వచ్చారు. స్నేహి పిల్లలు మరియు సమాన పిల్లలు స్మృతి వచ్చారు. స్నేహి పిల్లలకు సమానంగా అవ్వాలనే కోరిక మరియు సంకల్పం ఉంది కానీ కోరికతో పాటు, సంకల్పంతో పాటు సదా సమర్ధత ఉండటం లేదు. అందువలన సమానంగా అవ్వటంలో నెంబరు ముందుకి వెళ్ళడానికి బదులు వెనుక ఉండిపోతుంది. స్నేహం ఉత్సాహ, ఉల్లాసాలలోకి తీసుకువస్తుంది కానీ సమస్యలు స్నేహం మరియు శక్తి రూపం యొక్క సమానస్థితిని తయారుచేసుకోవటంలో బలహీనంగా చేసేస్తున్నాయి. సమస్యలు సదా సమానంగా అయ్యే స్థితి నుండి దూరం చేసేస్తున్నాయి. స్నేహం కారణంగా బాబాని మర్చిపోలేకపోతున్నారు కూడా, అవ్వడానికి పక్కా బ్రాహ్మణులే, వెనుకకి వెళ్ళేవారు కూడా కాదు, అమరులు. కానీ కేవలం సమస్యను చూసి ఆ సమయంలో కొంచెంసేపు భయపడిపోతున్నారు. అందువలన నిరంతరంస్నేహం మరియు శక్తి యొక్క సమానస్థితిని అనుభవం చేసుకోలేకపోతున్నారు.

ఇప్పటి సమయాన్ని అనుసరించి జ్ఞానసాగరులుగా, శక్తిశాలిగా, విజయీస్థితి యొక్క చాలాకాల అనుభవీగా అయిపోయారు. మాయ యొక్క, ప్రకృతి యొక్క లేదా ఆత్మల ద్వారా వచ్చే సమస్యలతో కూడా అనేకసార్లు అనుభవీ ఆత్మలుగా అయిపోయారు. క్రొత్త విషయం కాదు. త్రికాలదర్శులు. సమస్యల ఆది, మధ్య, అంత్యం మూడు కాలాలు తెలుసు. అనేక కల్పాల విషయం వదిలేయండి కానీ ఈ కల్పంలోని బ్రాహ్మణజీవితంలో కూడా సమస్యను బుద్ధి ద్వారా తెలుసుకుని విజయీగా అవ్వటంలో లేదా వాటిని దాటి అనుభవీ అవ్వటంలో క్రొత్తవారు కాదు, దీనిలో పాతవారు అయిపోయారు. ఒక సంవత్సరం నుండి జ్ఞానంలో ఉన్నవారైనా కానీ ఈ అనుభవంలో పాతవారే. ' క్రొత్తదేమి కాదు ' అనే పాఠాన్ని కూడా చదువుకుని ఉన్నారు. అందువలన వర్తమాన సమయానుసారంగా ఇప్పుడు సమస్యలకు భయపడటంలో సమయం పోగొట్టుకోకూడదు. సమయం పోగొట్టుకోవటం ద్వారా నెంబర్ వెనుకకి వెళ్ళిపోతుంది.

బ్రహ్మ తల్లి అన్నారు – విశేష స్నేహిపిల్లలు ఒకరు, మరియు సమానంగా అయ్యే పిల్లలు ఒకరు, ఇలా రెండు రకాలైన పిల్లలను చూసి ఏమి సంకల్పం వచ్చిందంటే వర్తమాన సమయానుసారం ఎక్కువమంది పిల్లలను సమానస్థితికి సమీపంగా చూడాలనుకుంటున్నారు. సమానస్థి గల వారు కూడా ఉన్నారు కానీ ఎక్కువమంది సమానస్థితికి సమీపంగా చేరాలి, అమృతవేళ పిల్లలను చూసి సమానంగా అయ్యే రోజు స్మృతి వస్తూ ఉంది. మీరు స్మృతిదినోత్సవాన్ని స్మృతి చేస్తున్నారు మరియు బ్రహ్మ తల్లి సమానంగా అయ్యే దినోత్సవాన్ని స్మృతి చేస్తున్నారు. ఈ శ్రేష్ఠ సంకల్పాన్ని పూర్తి చేయటం అంటే స్మృతిదినోత్సవాన్ని సమర్ధ దినోత్సవంగా చేసుకోవటం. స్నేహం యొక్క ఈ ప్రత్యక్షఫలాన్నే తల్లి, తండ్రి చూడాలనుకుంటున్నారు. పాలనకు లేదా బాబా యొక్క వరదానాలకు శ్రేష్ఠఫలం ఇదే. తల్లి, తండ్రికి ప్రత్యక్షఫలం చూపించే శ్రేష్ఠ పిల్లలు మీరు. ఇంతకు ముందు కూడా చెప్పాను – అతి స్నేహానికి గుర్తు ఏమిటంటే, స్నేహి అయిన వారు తన స్నేహితుని లోపాన్ని చూడలేరు. అందువలన ఇప్పుడు తీవ్రమైన వేగంతో సమానస్థితికి సమీపంగా రండి. ఇదే తల్లి యొక్క స్నేహం. ప్రతి అడుగులో తండ్రిని అనుసరిస్తూ నడవండి. విశేషాత్మ

Created by Universal Document Converter

అయిన బ్రహ్మ ఒక్కరికే సాకారంలో తల్లి, తండ్రి రెండు పాత్రలు నిర్ణయించబడి ఉన్నాయి. కనుక విచిత్ర పాత్రధారి మహానాత్మ యొక్క డబల్ స్వరూపం పిల్లలకు తప్పక స్మృతి వస్తుంది. కానీ బ్రహ్మ తల్లి లేదా తండ్రి యొక్క మనస్సులోని శ్రేష్ట ఆశ ఏమిటంటే అందరూ సమానంగా అవ్వాలి అని; దీనిని కూడా స్మృతి చేయండి. అర్థమైందా? ఈనాటి స్మృతిదినోత్సవం యొక్క శ్రేష్టసంకల్పం – సమానంగా అవ్వవటసిందే. సంకల్పంలో, మాటలో, సంబంధ సంపర్కంలో సమానంగా అంటే నిరక్ష్యం అవ్వకూడదు. క్రొత్తదేమికాదు అనే మాటను నిర్లక్ష్యంగా కూడా ఉపయో గిస్తున్నారు. కానీ అనేకసార్లు విజయీ అవ్వటంలో క్రొత్తదేమికాదు అని అనుకోవాలి. ఈ విధి ద్వారా సదా సిద్ధిని పొందుతూ ఉండండి. మంచిది. అందరు చాలా ఉత్సాహంతో స్మృతిదినోత్సవాన్ని జరుపుకునేటందుకు వచ్చారు. మూడు అడుగుల స్థలం ఇచ్చినవారు కూడా వచ్చారు. మూడు అడుగుల స్థలం ఇచ్చి మూడు లోకాలకు యజమాని అయ్యారంటే అది ఇచ్చినట్లు అయ్యిందా? సేవ ద్వారా పుణ్యాన్ని జమ చేసుకోవటంలో తెలివైనవారు అయ్యారు. కనుక ఆ తెలివికి శుభాకాంక్షలు. ఒకటి ఇచ్చి లక్ష పొందే విధిని ఉపయోగించే ధైర్యం చేశారు. కనుక విశేషంగా ఈ స్మృతిదినోత్సవానికి అటువంటి శక్తివంతమైన పిల్లలను పిలిపించాను. బాబా రమణీయంగా సంభాషిస్తున్నారు. స్థానం ఇచ్చినవారిని విశేషంగా పిలిచారు. బాబా కూడా మీకు స్థానం ఇచ్చారు కదా! స్థానం ఇచ్చిన వారి జాబితాలో బాబా పేరు కూడా ఉంది కదా! ఏ స్థానం ఇచ్చారు? అటువంటి స్థానాన్ని ఎవరూ ఇవ్వలేరు. బాబా తన హృదయసింహాసనాన్ని ఇచ్చారు. ఎంత గొప్ప స్థానం ఇది! ఈ అన్ని స్థానాలు దానిలో వచ్చేస్తాయి కదా! దేశ, విదేశాల సేవాస్థానాలు అన్నింటినీ కలిపినా కానీ పెద్ద స్థానం ఏది అవుతుంది? పాత ప్రపంచంలో ఉన్న కారణంగా ఇటుకలతో కట్టిన ఇంటిని మీరు ఇచ్చారు కానీ బాబా అయితే సింహాసనం ఇచ్చారు; ఆ సింహాసనంలో సదా నిశ్చింతాచక్రవర్తిగా కూర్చుంటారు. అయినప్పటికీ ఏ రకమైన సేవ అయినా, స్థానం ద్వారా సేవ చేసినా, స్థితి ద్వారా సేవ చేసినా ఏ సేవకు అయితే గొప్పతనం స్వతహాగానే ఉంటుంది. స్థానం ఇచ్చిన సేవకు చాలా గొప్పతనం ఉంటుంది. ఎవరితోనైనా అలాగే అంటూ, ఎవరినైనా ముందు మీరు అంటూ చేసే సేవకు గొప్పతనం ఉంటుంది. కేవలం ఉపన్యాసం చెప్పటమే సేవ కాదు. ఏ విధితో సేవ చేసినా అంటే మనసా, వాచా, కర్మణా ద్వారా, చివరికి సామానులు శుభ్రపరిచే సేవకు కూడా గొప్పతనం ఉంది. ఉపన్యాసం చెప్పేవారు ఎంతటి పదవి పొందుతారో అంతగానే యోగయుక్త, యుక్తీయుక్త స్థితిలో స్థితులై సామానులు శుభ్రం చేసేవారు కూడా శ్రేష్ట పదవిని పొందగలరు. ఉపన్యాసం నోటితో చెప్తారు, ఇది స్థితితో చేస్తారు. కనుక సదా ప్రతి సమయం సేవావిధి యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని గొప్పవారిగా అవ్వండి. ఏ సేవకు అయినా ఫలం లభించకపోవటమనేది ఉండదు కానీ సత్యమైన మనస్సుకే యజమాని రాజీ అవుతారు. దాత, వరదాత రాజీ అయిపోతే ఇక లోటు ఏమి ఉంటుంది! వరదాత, భాగ్యవిధాత, జ్ఞానదాత అయిన భోళాబాబాని రాజీ చేసుకోవటం చాలా సహజం. భగవంతుడిని రాజీ చేసుకుంటే ధర్మరాజు శిక్షల నుండి కూడా రక్షించబడతారు, మాయ నుండి కూడా రక్షించబడతారు. మంచిది.

నలువైపుల ఉన్న స్నేహం మరియు శక్తి యొక్క సమానస్థితిలో ఉండేవారందరికి, సదా తల్లి, తండ్రి యొక్క శ్రేష్ట ఆశను పూర్తి చేసే ఆశాదీపాలకు, సదా ప్రతి విధి ద్వారా చేసే సేవ యొక్క గొప్పతనాన్ని తెలుసుకునేవారికి, సదా ప్రతి అడుగులో తండ్రిని అనుసరించే వారికి, తల్లి, తండ్రికి స్నేహం మరియు శక్తి ద్వారా సమానంగా అయ్యే ఫలం చూపించేవారికి, ఈవిధమైన స్మృతిస్వరూప సర్వ సమర్థ పిల్లలకు సమర్థబాబా యొక్క సమర్థదినోత్సవ ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter